Regd No. H. 40 / M. 3813

ప్రతి
సోమ, గురువారము
వెలువడు
జాతీయ పత్రిక
సంపుటము ౧౯
సంచిక ౨౬

గోలకొండపత్రిక

పడిపత్రిక ఒక అణా

హైదరాబాదు దక్కన్
శా. శ. ౧౮౬౩
వృషసం॥ర
ఫాల్గుణ బ॥ ౩౦
సోమవారము
౧౬-౩-౧౯౪౨

ముందు జపానువారి లక్ష్యములు

ఆస్ట్రేలియా ఇండియాల సన్నాహ సంరంభము

బర్మాలో యుద్ధము

బర్మాలో బ్రిటిషు సేనలు రంగూనునుండి లేచి పోవునప్పుడు అక్కడినుండి తాము వెంటబెట్టుకొనిపోజాలని యుద్ధోపయుక్తములైన సామగ్రి నంతయు ధ్వంసము చేసి శత్రువులకు ఉపయోగించ కుండ చేసిరి. ఇట్టివాటిలో నూనెలు శుద్ధిచేయు కర్మాగారములు, డాకులు మున్నగునవి చేరియున్నవి.

జపాను సేనలు రంగూనునకు ఉత్తరమున ౨౦ మైళ్ళ దూరమున [illegible]

[illegible]

సింహళ ద్వీపము

[illegible]

భారత దేశము

[illegible]

చైనాలో యుద్ధము

[illegible]

ఈస్టిండీస్‌లో యుద్ధము

[illegible]

బలమును జపానుపురోగమనమును ప్రతిఘటించుటకై ఏమిచేయవలెనో ఆలోచించ దలచినారు.

ఇప్పుడు మరికొన్ని దీవులను జపానువారలాక్రమించలేరు. కాని అవి అట్లేఎక్కువకాలము జపాను సేనలను ప్రతిఘటించజాలవు. జావాలో ఇప్పుడు ౩౦౦౦ ఆస్ట్రేలియావారికేన ౨౫౦౦౦ ఇంగ్లీషువారిసేనయు, పోరాటమును చేయుచున్నవట. [illegible]

ఆస్ట్రేలియా వైపు

ఆస్ట్రేలియా వారిరక్షణలోనున్న దీవులపైజపానువారి విమానాలదాడులును, సేనలుదిగుటయును జరుగుచున్నది. [illegible]

[illegible]

జపాను వారి ముందు యత్నము

[illegible]

రష్యాలోయుద్ధము

[illegible]

సెలవు

ఉగాదిపండుగ కారణముచే రాబోవు గురువారము సంచిక ఉండదు.

వ్యవస్థాపకుడు.

బొంబాయినగరములో సైనికుల అకృత్యములు

బొంబాయి కార్పొరేషను చర్చ

బొంబాయినగరములో తెల్ల సైనికులవల్ల అక్కడి స్త్రీలకుగల సంకటములనుగురించి బొంబాయికార్పొరేషనుసమావేశమందు ఈ మార్చి ౧౧ తేదిన చర్చజరిగినది. ఆచర్చ అంతకుముందు ఒకరోజు కొంతదూరముజరిగి ఆగియుండెను- మరల ఆరోజునకూడ అచర్చపూర్తి కాలేదు.

సైనికుల దుర్వర్తన గలిగియున్నారనుమాట ఈనగరమందు బెదరుపుట్టినదని ప్రభుత్వమువారికి తెలియజేయవలెనని [illegible]

[illegible]

లిబియాలో యుద్ధము

[illegible]

టర్కీలో రష్యావాని అరెస్టు

[illegible]

ఉగాది శుభసందేశము

మా పాఠకులందరికి చిత్రభాను సంవత్సర ఉగాదిశుభకాంక్షను ప్రీతిపూర్వకముగా పంపుచున్నాము. దేశము సుభిక్షముతోకూడిన ప్రజలు కాలరక్షసుడలి [illegible] ప్రేమతోకూడినవారై సుఖులై యుండవలెనని భగవంతుని ప్రార్థించుచు. [illegible] గా నిర్మలహృదయముతో ప్రార్థించుచుగాక.

"సహనావవతు, సహనౌభునక్తు సహవీర్యంకరవావహై,
తేజస్వి నావధీతమస్తు మావిద్విషావహై"

[illegible]

ఆసియాజాతీయులపై నిషేధము తొలగింపు ఆలోచనలు

ఆసియాఖండవాసులు విద్యార్థులు వ్యాపారస్థులు [illegible]

[illegible]

త్రిస్థాయీ [illegible] సమ్మేళనములు చేసిరి- హిందూముస్లిం ఐకమత్యము, ఖాదీప్రచారము గ్రామోద్ధరణలో వయోజనవిద్య, హరిజనోద్ధరణ కావింపవలెనని తీర్మానించిరి- [illegible] ఒకదిచారణ కమిటీని ఏర్పాటుచేయవలెననికోరిరి- [illegible] సిరద్దుచేయవలెనని తీర్మానించిరి.

ప్రకటన

నా తండ్రిగారు [illegible]కోల నర్సయ్య మ॥ సింగారెడ్డిపాలెం తా॥ సూర్యాపేట గారు తనపేర పట్టమార్పిడుండి నాకబ్జాలో యుండబడిన సర్వే నెం, 93-94-౧౩౧-౧ ౨-౨-౧ ౨౩-౧ ౨౪- ౧౧౩- ౩౩-౩ ౨-౩౪-౩౬-౩౦-౩౫-౩౭ మ॥ముజాఫ్ఫరు నాకు నిర్ణయ చెలపయిన విక్రయిస్తూ నైకనాతో వొడంబడికచేసి అందుకు నూరు రూపాయిలు బయాన తీసుకొని వృషసం॥ర మాఘబ॥౧౪ రోజు నాక్కు యకరారుపై వ్రాసిఇచ్చినారు. అందుకు ఇప్పుడు దురుద్దేశముతో ఆయన ఇతరులకు అమ్మకలంచినట్లు తెలియబడుచున్నది. అటుల అమ్మకమునకుగాని ఇతరులు కొనడమునకుగాని అర్హతలేకుండుటేగాక శాసనవిరుద్ధ మగుటవల్ల అది చెల్లనేరదు- కొన్నవారికి క్రయధనము వృథాపోవుటయేగాక భూమి కూడ లభించక అన్నితీర్ల నష్టపడుదురు-

ఇట్లు
కట్టికోల పార్థసారథి
మ॥ సింగారెడ్డిపాలెం
తా॥ సూర్యాపేట





గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర ఫాల్గుణ బ॥ 30 సోమవారము

జపాను విజృంభణము

జపాను యుద్ధము ప్రకటించి మూడు నెలల ఒకవారము అయినది. ఇంతలోనే ఏంతో మార్పు కలిగింది. జపాను ఎదురుపెట్టిన శత్రువులందరితోను జయమే పొందుచున్నది. ముట్టడించినవెల్లను వశమైపోయినది. పట్టినదెల్లను బంగారమైనది. ఇండోచీనాను ఆక్రమించుకొన్నది. దానికి ముందు మాటలతో ముందుకాలములో ఫ్రెంచివారికి చదిలేది అబద్ధముగా కనబడుతుంది. థాయిలెండుతో ఏదో రహస్యముగా సంధిచేసుకొన్నట్లున్నది. లేకుంటే థాయివారు యుద్ధము చేసినట్లు నటించి 24 గంటలలో వారికి లోబడిపోవుట తర్వాత వారి పక్షంగా యుద్ధము చేయుటకు వేరే అర్థము కానరాదు. నిర్లక్ష్యముతో అశ్రద్ధ చేసిన అమెరికా సైన్యాన్ని హవాయిద్వీపాలలో జపాను హతమార్చెను. ఫిలిప్పైను ద్వీపాలలో చాలాభాగాన్ని ఆక్రమించుకొనెను. అయినా ఫిలిప్పైనులో ఇంకా యుద్ధము జరుగుతుండంటే ఫిలిప్పైను జనులకు చాలా పట్టింపు ఉన్నదని తెలుస్తుంది. వారికి 1946లో సంపూర్ణస్వరాజ్యము రానుండెను. వారికిదివరకే ముప్పాతిక స్వాతంత్ర్యమును అమెరికావారిచ్చియుండిరి. అందుచేత వారు ఇది మాదేశము అని యుద్ధము చేసిరి. కాని ఆయుధబలము లేనిది ఉత్త ఉత్సాహము ఈకాలములో పనికిరాదు.

జపానువారు మలయాను సులభముగా గెలిచిరి. అభేద్యమనుకొన్న సింగపూరును ఒకవారములో భస్మము చేసిరి. బర్మాలో ముందుకు వేగముగా వచ్చుచున్నారు. రంగూను పడిపోయెను. ఇక ముందేమి జరుగునో? జపాను ఇండియామీద పడునా లేక ఆస్ట్రేలియామీదనా లేక సిలోనుమీదనా అని ఊహలు చేయవలసిన పనిలేదు. సిలోనుకు అపాయముందని అచ్చట ఇంగ్లీషువారిని ఖాళీ చేయుచున్నారు. హిందూస్థానీ సైన్యము అచ్చట రక్షణానికి వెళ్లింది. కాని సిలోనుకంటే బెంగాలుకే ఎక్కువ ప్రమాదమున్నది. బర్మాను ఇంతలో కబళించి బెంగాలుపై పడవచ్చును. కలకత్తాను ముట్టడించవచ్చును. బర్మాలోని సైన్య మీపని చేయవచ్చును. ఇక జావను కబళించి న్యూగినీలోని పట్టణాలను రేవులను పట్టుకొనుచున్న సైన్యము ఆస్ట్రేలియామీద పడుటలో సందేహమున్నట్లు కానరాదు. న్యూగినీకి ఆస్ట్రేలియాకు దూరము చేయి అందినంత సమీపమే. ఆస్ట్రేలియా ఒక పెద్దఖండము. ఇండియాకంటే పెద్దది. కాని ఇండియాలో 39 కోట్ల జనులుంటే ఆస్ట్రేలియాలో 70 లక్షల మందిమాత్రమే యున్నారు. అనగా మన తెలంగానాలో ఎంతమంది కలరో అంతమంది అంతగా వ్యాపించి ఉన్నారు. అట్టి స్వల్పజన సంఖ్యగల అంత పెద్దదేశాన్ని రక్షించుకొనుట చాలా కష్టము. అయినా ఆస్ట్రేలియా మంత్రి ఆశయము మాత్రము గట్టి మాటలతో కూడియున్నది. "దేవుడు మేలుచేస్తే ఈ ఖండాన్ని కట్టి తెల్ల ఖండముగానే స్థిరముగా నిలబెట్టుతాము" అని వారిటీవల ప్రకటించియుండిరి. మాటల గంభీరము ఆత్మాభిమానముతో కూడినదై యున్నవి. కాని ఆస్ట్రేలియాకు నౌకాబలమున్నా విమానబలమున్నా చాలా తక్కువ. అందుచేత వారు తమ సైన్యాలను ఇతర పాశ్చాత్య యుద్ధరంగాల నుండి వాపసు పిలిపించుకొంటామని రెండునెలలనాడే పోరుపెట్టియుండిరి. బ్రిటిషు ప్రభుత్వమువారును దాని కంగీకరించిరి. ఆస్ట్రేలియా అవస్థ అదివరకు తుంద. ఇక మనకథ?

ఆస్ట్రేలియాకు యుద్ధము నెత్తిమీదికి వచ్చి పడినదో హిందూస్థానానికియు ద్ధము పక్కబల్లెమువలె పోటువేయుచున్నది. మా హిందూస్థానీ సైన్యాలను ఆస్ట్రేలియావారివలె మనము న్నా వాపసు పిలిపించుకో వచ్చునుకదా. ఆసంగతి మనము చెప్పజాలము. మనరక్షణ అంతయు బ్రిటిషు ప్రభుత్వానికే తెలియును. దేశములో అన్నిపార్టీల నాయకులన్నా మేము నాజీలను, జపానీలను, ఫాసిస్టులను అసహ్యించుకొంటాము అని అంటారుకాని అంగీకరించి ఏమి న్నిచేయుదురు. మా దేశమును రక్షించుకొనే ఏమాటలతోనే అగునా! మహాత్మాగారు అహింసను ఆశ్రయించినారు. వారిశిష్యులకు యుద్ధము నడిపించే కొంది అహింసయందు విశ్వాసమున్న గలదున్నది. తుదకు మొన్ననే రాజాజీ గారిట్లన్నారు. అక్షరాజ్యాల వారు మనదేశముమీద దాడిచేస్తే వారిని ప్రతిఘటించుటకు అహింసను వదలి వేరే విధమును అవలంబించవలసి వస్తుంది అని అన్నారు. అంటే మేము తుపాకులను పట్టుతామని వారి అభిప్రాయము. మరి ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యమిస్తే ఇంటింటికి ఒక యువకుడు యుద్ధానికి రావలసింది అని దినమున్నా అంటున్నారు. అంటే బ్రిటిషు ప్రభుత్వానికి కాంగ్రెసుకు సంధికుదిరిందంటే మరునాడే Conscription నిర్బంధ సైనికసేనా శాసనము చేస్తారన్నమాట అదిమంచిదే. కాని ఇద్దరికిన్నీ సంధియెట్లు కుదురవలె. ఎన్నడు కుదురవలె. "అలస్యము అమృతం విషం" అని ఎన్నికతాబ్దాల క్రిందనో మనపెద్దలు చెప్పినారు. ఇప్పుడది అక్షర మక్షరము నిజమగుచున్నది. హిందూస్థానీ ఆంగ్లస్థానీ సంధిప్రతింభలు పూర్తి అయ్యేవరకు శత్రువులు ఆగివుంటారా? మించినతర్వాత ముంచుకొనివచ్చిన తర్వాత ఏమిచేయవలెను: ఒకదిక్కు సహద్దున బాంబులు తాండవమాడుతుంటే ఇంకొకదిక్కు ఇండియాలో తగా యువకులు తుపాకులుపట్టి శిల్పు నేర్చుకొంటారా? అట్టి నేర్పువారు కొత్త తుపాకులతో కొత్తగా గురిపెట్టి కాల్చేదెన్నడు. శత్రువులను ధ్వంసంచేసేదెన్నడు. ఇల్లు కాలినప్పుడే బావి త్రవ్వుట కారంభించితే యెట్లుంటుంది?

ఇట్టిసమస్యలు చాలాగొప్పవి. మన అందుబాటులో లేవు. దేశనాయకులు రాజ్యాంగవేత్తలు, బ్రిటిషు నేతలు కలిసి యోచించే గొప్పవిషయాలు. మనకు తెలిసిన విషయాలు వేరుగా ఉన్నవి. మద్రాసు ఖాళీ అగుచున్నది. బొంబాయి కరాచీలలో పనిలేనివారు వెళ్లిపోవచ్చునని ప్రభుత్వము చాటుచున్నారు. కలకత్తా అపాయస్థితిలోనికి వచ్చుచున్నది. మలయాపై జపానువారు పడిననాటినుండియు కలకత్తా ఖాళీ అగుచునే ఉన్నది. తుదకు మన హైద్రాబాదులోని జనులుకూడా తొల్లగా కదలసాగినారు. ధనికులకు తమ ద్రవ్యరక్షణ యొక్క చింత. ప్రాణాల సంరక్షణముకూడా వారికి అవసరము. బీదలకు ఒక ప్రాణాలు దక్కించుకొనే ఆలోచనలు మాత్రమే కలవు. అయితే భీతియు ప్రాణముతోకాకుండా స్త్రీలు మానముకూడా రక్షించుకోవలసి యున్నది. ఇట్టి అల్లకల్లోలము ఉండు కాలములో దేశమందు గుండాలు, తుంటరులు, దొంగలు వ్యభిచారులు చెలరేగుదురు ఈసంగతి ప్రభుత్వానికికూడా బాగా తెలియును. ప్రజానురంజక ప్రభువులైన మ. ఘ. వ. ప్రభువుగారే మూడు వారాల క్రిందట ఈముచ్చటను పత్రికలలో ప్రకటింపచేయుచు అట్టి దుర్మార్గుల ఆటలు సాగకుండా నా ప్రభుత్వము గట్టి ఏర్పాట్లు చేయుచున్నదని సెలవిచ్చినారు.

మనరాష్ట్రములో అనాదిగా నివసించుచు వచ్చిన హిందూముస్లిములలో కాని ఇతర జాతులలోకాని కల్లోలములు కలిగించు భావాలు లేవనియే చెప్పవచ్చును. కాని బయటినుండి నిరాఘాటముగా వచ్చుచున్న విదేశీవారు కత్తులు తుపాకులు మున్నగు ఆయుధాలు కలవారై దేశమందు వ్యాపించుకొని యున్నారు. అట్టివారివలన 4 రోమాంచములు కలుగవచ్చును. దానికి నిదర్శనముగా రోహిలాలవలన కొన్ని దాకాలు జరిగినట్లు పోలీసు రిపోర్టులే తెలుపుచున్నవి. ఈరాహీలు 3-4 మాసాలు తెలంగానా పల్లెలలో చేసిన భీభత్సము అందరికిని తెలియును. ఇట్టివారిని వారివారి స్వదేశాలకు వెంటనే ప్రభుత్వమువారు పంపవలెను. అదేవిధముగా దౌర్జన్యములు చేయు జాతులెవ్వరైననుసరే వారు హిందువులుకాని, ముసల్మానులుకానీ, శిక్కులుగానీ వారినందరిని వారు బయటినుండి ఈ పదేండ్లకాలములో వచ్చినవారగుచో వారి నివసం వేయవలెను. హైదరాబాదు రక్షణ శాసనము ప్రజారక్షకశాసనము అను శాసనాల ప్రకారమిట్లు చేయవచ్చునను కొందుము. ఇంతేకాక పెద్దపెద్ద పట్టణములలో వాడవాడకు స్వయమనుష్యు వారినిరలిపి నమ్మకమైన ముఖ్యులను సంరక్షకదళముగా ఏర్పాటు చేయవలెను. తమిళనాడులో "ఊరకాపు" దళములను ఏర్పాటు చేయుటకై రాజాజీగారు ప్రచారము చేయుచున్నారు. మైసాయి జవాదుగారుమచ్చిన సందేశములోని ప్రత్యక్షరమును ప్రజలు గమనింపవలెను. ఈ సమయములో దేశాభిమానము అవసరము. దేశాభిమానములేని కాలమందే పిండారీల జాతియు, ఠగ్గుజాతియు ఉద్భవించెను. దేశాభిమానము లేందని మలయావారును, తూర్పుయిండియా దీవులవారును యుద్ధరంగమ యొక్క ప్రేక్షకులుగా ఉండిరట్లు పత్రికలలో అప్పుడప్పుడు కొందరుచేయు విమర్శలబట్టి తెలియవచ్చుచున్నది. వారి సీమాల యొందుకు పార్లమెంటులోని కొందరు సభ్యులిటీవల సెబర్మా మలయాలో జనులకు యుద్ధమందాసక్తి లేదని తెలిపి బర్మాలో దేశద్రోహులు (క్విస్లింగులు) ఎక్కువైనారని తెలుపుచున్నారు. బర్మా పూర్వమంత్రియే మొకటి క్విస్లింగని అతన్ని బ్రిటిషువారు ఖైదులో ఉంచిరందదు తెరుగుదురు. ఇండియాకు ఇట్టిదుర్గతి పట్టుకూడదని మైసాయిగారు మొదలు కొని సామాన్యపౌరుని వరకును కోరుచున్నారు ఈసమయములో దేశద్రోహము చేయుటకన్న మించిన ఘోరపాతకమొకొకటి యుండదు.

యుద్ధములో భర్తీ

తెలంగానా పల్లెలలోని జనులు మొదలెసిరికి అందులో ఇట్టికాలాలలోని వదంతులు వారికిభీభత్సము కలిగించును. ఏమన్నాసరైనా వేషంవేసుకొని కొలత కట్టుకొని ఒంటరిగానో జంటగానో పోవు ... "నల్లని నీలాకతీసుకోవలెను. నీవుసైన్యంలో భర్తీకావలెను" అని అంటె చాలును. నిలువెల్లనిరై ఉక్కిరి బిక్కిరై "నీభాంచ నీకాలాం నీకాల్మొక్కుతా" అనేదేకాక రుమాలలో దుప్పట్లో అమ్ముకొని వచ్చినయు వాశయునికి చాటుగా ముడుపుచెల్లించుకొని పసుకొండల వేంకటరమణా బ్రతికించినావురా అని దీర్ఘనిశ్వాసం విడుచుకుంటివార్త లొకటిరెండు మావ్యత్తికలో ప్రకటించియుంటిమి. ఒక దుండగీని స్త్రీల్ నంబరుకూడా మా విలేఖకుడు తెలిపియుండెను. ఆ వార్త ప్రభుత్వంవారి దృష్టికి పోయియుంటుంది. పోలీసువారు అట్టినంబరుగల సైకిలును దానిపైసవారి అయిన గుండాను కనుగొన్నారో లేకో?

ఇట్లుండగా కొన్నిదినాల క్రిందట రయ్యతు దినపత్రికలో మరొకవార్త వచ్చెను. నిర్మలఅశ్వ గ్రామానికి సైన్యం భర్తీకిగాను ఒకడుపోయె టు వాని బారి నుండి తప్పించుకొనుటకై ఒకడు గ్రామ సమీపంలోవుండే గుహలో దాగుకొనెనట. అచ్చట ఒక ఎలుగుబంటు వాన్ని చంపివేసెనట. హైదరాబాదు ప్రభుత్వము వారు బలవంతంగా సైన్యము భర్తీ చేయుటలేదని ప్రకటించినప్పుడు ఎవ్వడైనా పల్లెలలో జనులను బలవంతము చేసినవారు మోసగాండ్రని తెలుసుకొనవలెను.

ఈవారంలో మా మరొకవార్త వచ్చినది. సూర్యాపేట తాలూకాలో మొంపటి, ఫణిగిరి, ఒడ్డరిగూడెము మున్నగు గ్రామాలలో ఎవ్వరో సైన్యం భర్తీకి తిరిగినారట. భర్తీకి ఎవ్వరైనా వెళ్లియుండవచ్చును. కాని వారు ఇష్టములేని వారిని బలవంతము చేయజాలరు. అట్లు చేసినచో ప్రజలు ఖండితముగా నిరాకరించి న్యాయమగు పద్ధతులలో ప్రతిఘటించవచ్చును. చిన్నచిన్న విషయాలలో బెదరించిన వారికంతా భయపడే వారికి ధైర్యమిచ్చుటకష్టము.

ఒకటిరెండు ముచ్చట్లు

(మహమ్మద నిజాంగారివిమర్శ)

మహమ్మద నిజాంగారు సుబేదర్కారులో గుల్బర్గాలో ... ఫార్సీభాషలో వ్రాసినారు. "మార్నింగ్ నవార్ యాయిజంగు పత్రికలో వ్రాసినవాక్యము మా దృష్టిలో పడినది. అది "ఇప్పుడుపట్నమునుండి వెళ్ళిపోవుటలో భయపడవద్దు"" అన్నవాక్యము. ఆది ... శాకారులో నబడినది. ... అది యథార్థమైనదనియు, హితబుద్ధితో కూడినదియునై యున్నది. అయినా మా ... పరీక్షా సమయములో ధైర్యముగా ... ఈ ... ఆది ... "ఈ కారణముచేత ధైర్యముతో ... సమయములను ప్రతిఘటించవలెను. ... "అదమురు సంతానము పైంపబడినది ఏ పెయైనను తొలగిపోగలదు"

...

హైదరాబాదు ... సభవారిట్లు తీర్మానించిరి.

"హుమ్నాబాదులో అన్యాయము లోకించు సందర్భములో ముసల్మానులవారిపైబడి కేశవచంద్ర జీ గారిని నరసింగరావుగారిని ... గారిని చంపిన వార్త చాలా విచారము కలిగించింది. చనిపోయినవారి బంధువులకు సంపూర్ణముగా మేము సానుభూతి ... హిందువుల ఇట్టివార్తలవిని భయపడవలసినదేమి ... ఆత్మరక్షణచేసుకొనుశక్తిని సంపాదించుకొనవలెను ... హుమ్నాబాదులో ... ప్రభుత్వమువారు తెలిపినారు, ... ప్రభుత్వమువారుకాని ముసల్మానులుగాదు."

... ...

... యుద్ధ ... హైదరాబాదులో దాగి దొంగనోట్లు దొంగరూపాయిలు చేయుచుండిరి, వారిని పోలీసువారు పట్టుకొన్నారు ...

భారతదేశానికి క్రిప్సుగారికి రాయబారము

బ్రిటిషుయుద్ధమంత్రివర్గనిర్ణయములకు ఆమోదముపొందుటకు

ఈమార్చి ౧౧వ తేదీన బ్రిటిషు పార్లమెంటు కామన్సు సభలో ప్రధాని, చర్చిలుగారిట్లు ప్రకటన చేసిరి. "జపానీయుల పురోగమనమువలన భారతదేశ స్వతంత్రాలలో ఉదయించిన క్లిష్టపరిస్థితిచే బ్రిటిషువారికి భారతీయులకును మధ్యగల శక్తులన్నిటిని వారిదేశమును శత్రుదండయాత్ర భయమునుండి రక్షించుటకై ఐకమత్యము కలిగించవలెనని కోరిక కలిగినది.

మేము భారతదేశములో అనుసరించుచున్న విధానమును గురించియు, ఉద్దేశ్యమును గురించియు ౧౯౪౦ ఆగస్టులో ఒక ప్రకటన చేయబడియుండెను. సంక్షేపముగా దాని ఫలితార్థము యుద్ధానంతరము సాధ్యమైనంత శీఘ్రకాలములో భారతదేశము, భారతీయులు తమలో తాము ఒప్పుకొని నిర్ణయించుకొనునట్టియు భారతదేశ జాతీయ జీవితమునందు ప్రధానమైన సంఘములకు సమ్మతము కలిగినట్టియు రాజ్యాంగమును అనుసరించి ఈ దేశముతోను ఇతరములైన డొమినియనులతోను సమానమైన సంపూర్ణ స్వాతంత్ర్యముతో అధినివేశ ప్రతిపత్తిని పొందగలదనియే. అయితే నిన్న జాతులతో మరి అల్పసంఖ్యాకుల రక్షణవిషయమున మాకుగల బాధ్యతలును, భారతీయసంస్థానములతో మేము చేసికొనిన సంధులవల్ల మాకుగల బాధ్యతలును, ఒక చిన్న ఖండమనదగినంత దేశమైన భారతదేశముతో చిరకాలముగ మా అదృష్టము జోడించియుండుటవల్ల ఉదయించుచున్న చిన్న విషయముల పరిష్కారమును పరిపూర్తి చేయుటకు ఏట్టి పాటంకముగాని అధినివేశప్రతిపత్తి కలిగించుటాలస్యమునకు [illegible] పెట్టబడెను.

అయినప్పటికిని ఈ సామాన్య ప్రకటనలను నిర్ధారితార్థములనుగ చేసి భారతదేశములోని అన్ని తెగలవారలకును మరియు వారలకును మా నిష్కపటమైన నిశ్చయమును గురించి నమ్మకము కలిగించుటకై యుద్ధమంత్రివర్గమువారు సంయుక్తముగా ఇప్పటికిని భవిష్యత్తునకు కొన్ని నిర్ణయములను ఒప్పుకొనినారు. వాటిని భారతదేశము యొత్తముగా ఒప్పుకొన్నచో, అధిక సంఖ్యాకుల కోరికలకు శక్తిగల అల్పసంఖ్యాకులు అంతులేకుండ ప్రతిఘటన చేసి పోగకుండచేయునట్లున్న భయముగాని, లేక అధిక సంఖ్యాకులు ఒక తీర్మానము చేసికొన్నచో దేశములో సామరస్యమునకు భంగకరమగు విధమునను శాంతరాజ్యాంగము స్థాపించుటకు ఉపద్రవకరమగు విధమునను అది ప్రతిఘటించబడవచ్చునను భయముగాని ఉండకుండలేకపోవును.

భారతదేశమునకు సంపూర్ణ స్వపరిపాలనము సిద్ధించుటకు నిర్మాణపద్ధతి - [illegible] చేయుటకు మేము చేసిన ప్రయత్నముయొక్క, [illegible]ను వివాదపడవచ్చునని మేము మొదటనే అనుకొనియుంటిమి. కాని ఇప్పటివంటి సమయములో బహిరంగముగ ఏట్టి ప్రకటనను గాని చేయుటవల్ల మంచికంటె చెడుగే ఎక్కువ కలుగవచ్చును. మా ప్రణాళిక ఆచరణలో సాధ్యమైన, న్యాయముగా లభించదగిన ఆమోదము లభించగలదనియు అవిధముగ అందరిలోను ఉన్నశక్తులును భారతదేశరక్షణకై కేంద్రీకరించబడుటకు అనుకూల్యమేర్పడవచ్చుననియు మాకు మొదట విశ్వాసము గలుగవలెను. భారతదేశములో ప్రధానములైన సంఘములు తిరస్కరించునట్టియు, శత్రువు భారతదేశ ద్వారమువద్దకు వచ్చియున్న సమయములో రాజ్యాంగవిమర్శమునను మతభేదములచేతను కలిగెడి భయంకర వివాదములను రేపునట్టి ప్రకటనను మేము చేసినచో, అందరికిని సమానమైన రక్షణమునకు మేము చేసిన సహాయకరము కాదు.

కాబట్టి మేము యుద్ధమంత్రివర్గములో ఒకరు ఇండియాకు పోయి స్వయముగా మాట్లాడి మేము ఒప్పుకొనియున్నట్టియు, న్యాయమైన అంతిమపరిష్కారమని మేము నమ్ముచున్నట్టియు నిర్ణయముల ప్రయోజనము సిద్ధించగలదని సంతృప్తిపొందుట మంచిదని తలచితిమి. లార్డు ప్రీవీసీల్ గారును, ఈ సభానాయకులును అగు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఈ పనిభారము వహించుటకు సిద్ధపడినారు. వారిమీదను బ్రిటిషు ప్రభుత్వమువారు సంపూర్ణవిశ్వాసము నుంచియున్నారు. వారు ప్రభుత్వపక్షమున అధిక సంఖ్యాకులగు హిందువులనుండియే గాక అనేక కారణములచే సంఖ్యలో గొప్పయగు ముసల్మానులున్నను పెద్ద అల్పసంఖ్యాకులనుండి కూడ అవసరమైనంత ఆమోదమును పొందుటకు యత్నించగలరు-అదేసమయమున లార్డు ప్రీవీసీల్ గారు భారతదేశములో నిప్పుడు [illegible] ఉపద్రవమునుండి తమ శక్తిలోనుంచియున్న ప్రతిపద్ధతితో రక్షించుట బ్రిటిషు ప్రభుత్వమువారికి ఎక్కువ బాధ్యతయనుదానిని దృష్టిలోనుంచుకొని వైస్రాయిగారితోను, ప్రధాన సేనానితోను సైనిక స్థితినిగురించికూడ మాట్లాడగలరు.

స్వాతంత్ర్యముకొరకై ప్రపంచమున జరుగుచున్న సమయములో భారతదేశము యొక్క పని ఎంతోయున్నదనియు, అది ఇంతవరకును ఒంటరిగా పోరాడిన ధైర్యశాలులైన చైనీయ ప్రజలకు విశ్వాసపాత్రమగు మైత్రితో సహాయము చేయవలెనని యుద్ధమను జ్ఞాపకముంచుకొనవలెను. అంతేగాక దురాక్రమణ చేయువారల పురోగమనమునకు బలిష్ఠమైన దెబ్బ తీయుటకు తగిన ఆధారస్థానములలో భారతదేశమొకటి అని కూడను జ్ఞాపకముంచుకొనవలెను.

తగిన ఏర్పాట్లు చేయు ఉద్దేశముతో [illegible] చూచుకొని సర్ స్టాఫర్డు క్రిప్సుగారు బయలుదేరి పోగలరు. వారిపనిలో వారికి ఈ సభలోని అన్ని పక్షములవారి శుభాకాంక్షలు ఉండగలవు. ఇంతలోగా వారు పూనిన ఈ భారమును ఎక్కువ చేయునట్టిగాని, లేక మంచి ఫలితములు కలిగెడి అవకాశములకు కుంటు చేయునట్టిగాని చర్చలుగాని ఇక్కడగాని భారతదేశములోగాని ఉండరాదు.

సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు పార్లమెంటులో లేనప్పుడు ఈ సభానాయకుడుగ వారు చేయవలసినపనిని విదేశాంగ శాఖమంత్రియగు ఈడెన్ గారు చేయగలరు."

... ...

దేశీయ ముఖ్యుల అభిప్రాయములు

ఈ చర్చిల్ గారి ప్రకటనను గురించి గాంధిమహాత్ముని అభిప్రాయమడుగగా "నేను చర్చిల్ గారి ఉపన్యాసప్రకారము ఇప్పుడేమీ చెప్పను" అనిరి. కాంగ్రెసు అధ్యక్షులగు మౌలానా అజాద్ గారు "౧౯౪౦ ప్రారంభములో సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు ఇండియాకు వచ్చినప్పుడు వారు నన్ను చూచిరి. మరల కొద్దిరోజులలో వారు ఇండియాకు వచ్చునప్పుడు వారి మిత్రుడనుగా నేను వారికి స్వాగతమిచ్చెదను" అని జవహర్లాలుగారు "అభిప్రాయము చెప్పే కాలము ముందు రాగలదు" అని చెప్పినారు. సర్దార్ వల్లభ్ భాయిపటేలుగారు మాత్రము మార్చి ౧౧వ తేదీన అహమ్మదాబాదులో ఒక సభయందుపన్యసించుచు నిట్లు చెప్పిరి-"[illegible] కొట్టుకొనిపోవుచున్న సమయములో, వారలు మన కేదిగాని ఇయ్యదలచినా, మన మేదిగాని తీసుకొనుటకైనా సాధ్యము కాని సమయములో వారు వచ్చుచున్నారు-బ్రిటిషు ప్రభుత్వమువారు రెండేండ్ల క్రింద సర్ స్టాఫర్డుగారు భారతదేశానికి వచ్చినప్పుడే మన మాట విన్నచో, అప్పుడు పరిస్థితి మరొక విధముగా నుండియుండెడిది-ఇంగ్లండు గారు కేవలము అవమానముతో మనలను నిరాయుధులనుగా నుంచి అధికయుద్ధతంత్రము ఏర్పరచియుంచి ఇప్పుడు మనసహాయము అడుగుచున్నారు.

నెల్లూరు హిందువుల హక్కు-అపహ[illegible]

నెల్లూరులో హిందువులకు [illegible] దేవాలయముతో దిబ్బల ఊరేగింపు హక్కు ప్రాగ్వితరణ [illegible] సివిల్ కోర్టులో ౧౯౩౯, ౧౯[illegible]లో [illegible] సంవత్సరముల నుండి ఏదో ఒక [illegible] అమలు జరుగకపోవుచుండిన [illegible] జరిగిన [illegible] ఊరేగింపును జిల్లాకలెక్టరుగారు [illegible] పోలీసు సిబ్బందితో [illegible] రక్షణగా [illegible] కాని పెద్దబజారులోని [illegible] ఆక్రమించిన [illegible] మసీదువద్దనుండి, [illegible] పోవలసియుండిన [illegible] మహమ్మదీయులు [illegible] పడినవి- ఇద్దరు హిందువులకు [illegible] ప్రతిఘటించుటలో ఇద్దరు మహమ్మదీయులకు బయొనెట్ దెబ్బలు తగిలెను- [illegible] మహమ్మదీయులు అరెస్టుచేయబడిరి

తృతీయ కర్ణాట మహాసభ

హైద్రాబాదు రాష్ట్ర తృతీయకర్ణాటక మహాసభ ౨౬ ఆర్దిబెహిస్తు నాడు ప్రొద్దున గుల్బర్గా జిల్లాలోని షోరాపూరులో ప్రారంభమయ్యెను. అధ్యక్షులు అణ్ణారావుగారు బి-ఏ ఎల్-ఎల్-బి గుల్బర్గా వకీలు గారు ఆహ్వానసంఘాధ్యక్షులు హనుమంతరావుదేశాయి గారు. సభ మొదలగుటకుముందు అధ్యక్షుని ఊరేగింపు చేసిరి. సభలో ౧౦ వేలమంది వరకు ఉండిరి. ఆహ్వానసంఘాధ్యక్షుడు స్వాగతోపన్యాసము చదివెను- తర్వాత సందేశాలు చదువబడెను- తర్వాత అధ్యక్షుని ఎన్నిక జరిగెను. అటుపై అధ్యక్షుడు ఉపన్యసించెను అందలి ముఖ్యవిషయములివి-

ప్రజాప్రభుత్వాలవిజయానికై మనమంతా తోడ్పడుచున్నాము- మన ప్రభుత్వముగూడా చాలా తోడ్పడుచున్నది- కాని మనకు ప్రజాధికారాలు బహుశా యుద్ధానంతరము లభించునవేమో! మానవునికి వాక్స్వాతంత్ర్యము వ్యక్తిస్వాతంత్ర్యము పత్రికాస్వాతంత్ర్యము, సమావేశస్వాతంత్ర్యము చాలా అవసరము- దేశరక్షణము పేరఖప్పుడున్న స్వాతంత్ర్యాలే మాయమగుచున్నవి- మన హైద్రాబాదుప్రభుత్వమువారి కఠినచర్యలవలన కొందరు నాయకులు జైళ్ళకు వెళ్ళవలసివచ్చెను- స్వామిరామానందతీర్థ, ప్రాణేశాచారి, హనుమండ్లు శ్రీనివాసరావుగారలు ఈసంకటములకు లోనుగావలసివచ్చెను- ఇప్పుడు ప్రభుత్వమువారు వస్తువులపై కంట్రోలును వదలివారలవిన వాంఛనీయ పథములో మార్పు కలిగినదన్న మాట-

హైదరాబాదుసంస్థానమున్న రాజ్యాంగ సంస్కరణములలో ప్రజా పాలనయొక్క అంశము లేదు. ఈసంస్కరణలు ప్రజలకుతృప్తి కలిగించలేదు- ప్రజాప్రతినిధిత్వము నిరాకరించినది-ప్రజలకోరికలువిరుద్ధముగా ప్రభుత్వముచేటిని అమలు పెట్టజాలమన్నారు-

ప్రభుత్వమువారు గిర్దావరు(?)లను స్థాపించి ప్రజలకుసాయము చేయుచున్నారు కాని రైతులు భూమ్యాదాయశాఖలోని భానూని లోపాలవల్ల బందోబస్తులోని లివిజన్ పద్ధతివలన చెడిపోవుచున్నారు.

విద్యావిధానములో ఉర్దూ అధికప్రజలభాష కాదు. దానిలోవిద్యా చెప్పించుచున్నారు ఒక ఉర్దూకు ప్రాధాన్యమిచ్చి ఇతరభాషకు చాలా నష్టము కలిగించుచున్నారు ప్రజలమాతృభాషలో ఉండినవరకును విద్య చెప్పుగలవలెను-ఆయుర్వేదానికి ఎక్కువసహాయము చేయవలెను- ప్రభుత్వము బోగాద్రవ్యము చేయుచున్నను దానికితగిన ఫలితము కనిపించలేదు. బాధ్యతాయుతప్రభుత్వము అవసరము. అట్లగుటచే మ-ఘ-వ నిజాంగారి అధికారులకులోపముకలుగకు వారికి సహాయమిచ్చు మంత్రులు ప్రజాప్రతినిధులుగా ఉండవలెను-

తర్వాత పెద్దమొకటిత్రీర్మానము ప్రభుభక్తి నిరూపించుచు దానిపై అధ్యక్షులున్నూ, కాశీనాథరావు వైద్యగారున్నూ, తిర్మాజీ గారున్నూ మాట్లాడిరి-

అటుతర్వాతసభ ౩, ౪ ఆర్దిబెహిస్తు తేదులలో జరిగెను వివిధరాష్ట్రవిషయములపై విద్య, ఆర్థిక సమస్యలు, రైతులు, మున్నగువిషయములపై తీర్మానాలు కావింపబడెను-

ఈతృతీయకర్ణాటక మహాసభతోపాటిగా మహిళాసభకూడా జరిగెను. దానికి అధ్యక్షురాలు శ్రీమతి సుభద్రాబాయిదేశాయిఅనువారు ఏర్పాటై కార్యక్రమమునడిపించిరి.

బాలికోన్నత పాఠశాల

మొన్న శుక్రవారము ౧౬మార్చినాడు హైద్రాబాదు నారాయణగూడాలోని ఆంధ్రబాలికోన్నత పాఠశాలయొక్క వార్షికోత్సవము బహుమానప్రదానోత్సవము జరిగెను- నవాబు మెహదీయార్జంగు బహద్దరువిద్యామంత్రిగారు అధ్యక్షతవహించిరి- వారు మూడున్నర గంటలకాలమప్పుడు నవాబుగారు రెడ్డిహాస్టలుమదర్శించిరి-అచ్చటినుండివారు రాజాబహద్దరువెంకటరామారెడ్డిగారి యుక్తముగా బాలికోన్నత పాఠశాలకు వెళ్ళిరి- సరిగా ౪-౧౫ నిముషాలకు అచ్చటచేరిరి-బాలికల వ్యాయామ ఖేలనము ప్రదర్శించి గరల్గైడ్సువారికి స్వాగతమిచ్చిరి-బాలికాలకు ప్రక్కన కొత్తస్థలములో నున్నారు- అందు ఇంచుమించు ౪౦౦మంది అవిలువచేయు ఖేలనవస్తువులను శ్రీమంతు రాజారామదేవుబహద్దరు గారుబహూకరించియున్నారు-ఖేలనమునుచూచి తర్వాతనవాబుగారు రెడ్డిబాలికలవసతిగృహాన్ని చూచి అందలిపరిశుభ్రతకు అందలి ఏర్పాట్లకుచాలా మెచ్చుకొని ఆదేమాటసభలోను చెప్పిరి-తర్వాతసభలో ప్రవేశించిరి- సభ ౪-౪౫ నిముషాలకు ప్రారంభమయ్యెను స్త్రీపురుషులు ఇంచుమించు ఏడెనిమిదివందలవరకు వచ్చియుండిరి-బనాతా స్త్రీలకు ప్రత్యేకమగుఏర్పాట్లు చేయబడియుండెను- శ్రీమంతుమహారాణీగద్వాల్ సంస్థానంవారును ఇతరగొప్ప మహిళలును వచ్చియుండిరి,

రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు నవాబుగారిని అధ్యక్షులుగానుండుటకై ప్రార్థించిరి- వెంకటరంగారెడ్డి గారు బలపరిచిరి-తర్వాత నవాబుగారు ప్రారంభోపన్యాసమును చేయుచు ఇట్లు మాట్లాడిరి.

ఈపాఠశాల చాలామంచిపనిచేయుచున్నది- ప్రభుత్వమువారు బాలికలకు మాధ్యమికతరగతులలో ఉర్దూనిర్బంధమును తీసివేసినారు-ఈపాఠశాలకు ౨౦౦రూ॥ విరాళమును ప్రభుత్వమునుండి ఇప్పించుచున్నాను"

తర్వాత బూర్గులరామకృష్ణారావుగారు నవాబుగారికిపాఠశాలపక్షాన సన్మానపత్రమును చదివి సమర్పించిరి-తర్వాతబాలికలు పంగీతమూ, నాట్యము, హాస్యసంభాషణములు, కొన్ని నాటకరంగ ప్రదర్శనములు తెలుగులోను ఇంగ్లీషులోను ప్రదర్శించిరి-తర్వాత నవాబుగారు రుదిపలుకులలో ఉన్నతవిద్యలోసహితము స్త్రీలకు ఉర్దూనిర్బంధము తొలగించు ఆలోచనచేయబడునని తెలిపిరి- నవాబుగారు ౧౨౦ బహుమానాలను బాలికలకుపంచిపెట్టిరి-ఈబహుమానాలలో విశేషభాగము- శ్రీమంతురాజారామదేవరావు బహద్దరు (వనపర్తి రాజాగారున్ను) రా, బ. వెంకటరామ రెడ్డిగారున్ను) ఇచ్చియున్నారు-తర్వాత మాడపాటి హనుమంతరావు గారు అధ్యక్షులకును తదితరులకునుకృతజ్ఞతావందనములను తెలిపిరి-సభరాత్రిగం టలకు ముగిసెను-

గతవారము ఉస్మానియావిశ్వవిద్యాలయ కళాశాలలో విద్యార్థులనుఉద్దేశించి మ-ఘ-వ నిజాంగారు పంపినసందేశమును వినిపించిరి, ఈవిద్యార్థులుగతసంవత్సరముచేసిన అల్లరులవిషయమై ప్రభువుగారు వారికి హితబోధచేసినందుకు సంతాపమును వెల్లడించినారనియు, విద్యార్థులచర్యలు చాలాగర్హ్యమని తెలిపినారనియు తెలియవచ్చుచున్నది,

ప్రభుత్వ సహాయము

సాలెవారికి ౪లక్షలరూపాయీలను ఇచ్చి నూలును చౌకధరకు అమ్మించి నేతకు కావలసిన సహాయమిచ్చి నేసిన బట్టలను అమ్మించి హైద్రాబాదుప్రభుత్వము సాయపడనున్నదని గోలకొండ పత్రికలోవచ్చినది- పద్మశాలివారికిది ముఖ్యమగు సమాచారము- పద్మశాలిసంఘమువారు నిద్రపోకుండా నిర్లక్ష్యముచేయకుండా ప్రభుత్వమువారికి తమకృతజ్ఞతను భక్తివినయపూర్వకముగా తెలుపుకొనవలెను-గుల్బర్గా జిల్లాలోని సాలెవారికి సహాయం ఎక్కువగాదొరకనున్నట్లున్నది. ప్రభుత్వమువారిచ్చుచెచ్చుటఎవ్వరెవ్వరికి సాలెవారిలో సహాయము చేయనున్నారో ప్రభుత్వమువారితో ఉత్తరప్రత్యుత్తరాలుజరిపి జిల్లాలలోని పద్మశాలి సంఘములకును హెచ్చరికచేసి వారిద్వారా ప్రభుత్వమువారికి విజ్ఞప్తులపంపించవలెను- మరియు పద్మశాలివారిలో నేతనేయుటలోనే జీవనము గడుపువ్యక్తులనుండి దరఖాస్తులిప్పించవలెను. ఈ అవకాశమును పద్మశాలిసంఘమువారు పోగొట్టుకొనగూడదని తెలుపుచున్నాను.

ఒక పద్మశాలి-

బ్రిటనులో చెత్తయినుము జమచేయుట

బ్రిటనులో యుద్ధపరిశ్రములకు కావలసిన పనికిరాలిన యినుమును జమచేయుటకై చేసిన ప్రచారముయొక్క ఫలితముగా ఈ మార్చినెల తేదివాటికి దాదాపు ౧౫౬,౦౦౦ టన్నుల చెత్తయినుము జమచేయబడినదట. కాగితమును అట్టముక్కలను తగులపెట్టినవారలు శిక్షింపబడుదురని ఆజ్ఞ గావించబడినది,

యన్- జి- రంగాగారి విముక్తి

మార్చి౧౧న లేవన ప్రొఫెసర్ యన్-జి- రంగా ఎం ఎల్ ఎ-గారు హఠాత్కాలము ఎట్టిషరతులులేకుండ వెల్లూరిజైలునుండివిడుదలచేయబడిరి-వీరు౧౯౪౦ఏప్రిలునుండి జైలులోనున్నారు. ౧౯౪౧ఫిబ్రవరి౧౧నుండి విచారణలేకుండ నిర్బంధమునందుంచబడిరి.

వీరివిడుదలకు తీర్మానాలకేమ విచారణకును ఎట్టి సంబంధము లేదని తెలియుచున్నది.

చందాదారులకు మనవి

మాచందాదారులు బాకీలు వ్రాయునప్పుడు చందానెంబరు తెలుపుటలేదు. దయచేసి బాకీ నెంటు తమచందానెంబరు తెలుపగలరు,

మేనేజరు, గోలకొండపత్రిక

హిందూ ముస్లిం సఖ్యం

అర్యా,

మనరాష్ట్రంలోనుంచి బెజవాడ దైనిక పత్రికలు అందరు వేరుగా, నైజాము గారికి ప్రస్తుత యుద్ధములో బ్రిటిషువారికి సహాయము చేసినందుకు కానుకగా ఇండియా ప్రభుత్వము తిరిగి ఇస్తారన్న వదంతులపై బయలుదేరిన ఆందోళనను రాష్ట్రానికి దూరంగా మారుమూలలో పడివున్న నేను మీ పత్రిక ద్వారా చాలా జాగ్రత్తగా ఇటువంటి సమయాల్లో సహజంగా వుండే ఆతురతతో పరిశీలిస్తున్నాను. ఒక రాష్ట్ర రాజకీయస్థితిగతుల్లో కలిగే మార్పులు రాష్ట్ర పరిస్థితి జీవితంలో క్రింద మీద చెప్తాయి - రాష్ట్రపు భాగాలు పరిశీలించేటప్పుడు మతానికి స్థానమేది?

"ఇంకో జ్వాల" అనే శీర్షిక క్రింద మీరు (౨౮-౧-౪౨) వ్రాసిన వ్యాసంలోని ప్రతివాక్యం నాకిష్టం. ప్రతి ఆంధ్రుని మతభేదము లేక (జాతి భేదము అట్టే ఎక్కువ మన రాష్ట్రంలో లేదని నా అభిప్రాయము) — మనస్సుకు మెరుగు పెట్టి ఉంటుంది. నాకు మాత్రము ప్రత్యేకంగా, అయ్యో, మన రాష్ట్రం ఎన్ని అగచాట్లు పడవలసి వచ్చిందని పించింది. ఇతర దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ప్రజాజీవితానికి అభివృద్ధి కలుగజేసే ఆర్థిక, రాజకీయ సాంఘిక మార్పులతో దినదినాభివృద్ధి పొందుతూంటే మన రాష్ట్రాన్ని ఇరువురు మన నెత్తి మీద చేర మాడుతూ వుంటే చూచి సహించి ఇట్టి నెత్తురు గుక్క లుమ్రింగుతూ దూరోచ్చడానికన్న ఏమీ చేయలేని స్థితిలో వున్నామని సిగ్గు, రోషము, కోపము కలుగుతూంది నాకు.

నేను యిక్కడ చదువుకొంటూన్నా అలీగర్ అంటే ముస్లిముల విద్యాకేంద్రములని ప్రతీతి. ఓ పారిజాన్నా గారు మాట్లాడుతూ "అలీగర్ ముస్లిం ఇండియాకు ఆయుధాగారము" అన్నారు. కాని, నిజం చెప్పవలె నంటే ఉర్దూరాని ముస్లిముల (సామాన్యంగా దక్షిణ భారతీయులు)ను ఇక్కడ చాలా హీనంగా చూస్తారు. ఆంధ్రముస్లిములు వచ్చి గాని మాతృ ఉర్దూ కొద్దిగా చెల్లుతుంది గాని పాపము ముస్లిం తమిళుల భాగ్యం కోరుకోతగినదికాదు. ఓ తూరి ఇద్దరు తమిళ సోదరులు వారి మాతృభాషలో మాట్లాడుతూంటే ఓ ఉత్తర హిందూస్థానీయుడు (చెప్పడానికి సిగ్గు వేస్తుంది) యహ్ జానవరోంకి జబాన్ హై (ఇది పశువుల భాష) అన్నాడు — ఈవిధంగా వుంది దక్షిణభారతీయుల స్థితి ఇక్కడ, తమిళులం, ఆంధ్రులం అని చెప్పడానికి కొందరు ముస్లిములకు ఇక్కడ నామోష్కి, అటు పాకిస్థాన్ వైపు ఆశ్రయాలు చూచుతారు. కాని దాంతో స్వర్గ ప్రాప్యేదీ ఏల్లా?

ఇక్కడ అక్టోబరు ఆఖర్లోనూ, నవంబరు మొదటి వారములోనూ కొన్ని సభలు జరిగాయి. అందులో కొన్ని ఉపన్యాసాలు బహద్దూర్ యార్ జంగు బహద్దూరు గారూ, భాయి పరమానందజీ జిన్నా గారు యిచ్చినారు. ఆ పత్రికల్లో అంత ప్రాముఖ్యత పొందలేదు. నేను నా డైరీలో వ్రాసుకొన్న కొన్ని విషయాలు మీకు తెలుపుతున్నా, వాటిని మీ యిష్టం వచ్చినరీతిని ఉపయోగించుకోవచ్చు.

౩౦-౧౦-౪౧ ౧౧ గంటలకు ఉదయం స్ట్రాచీ హాలులో నవాబు బహద్దూర్ యార్ జంగు గారి ఉపన్యాసం. విషయం "హైదరాబాదు - హిందూ దేశ ముస్లిము లు" నవాబు గారివంటి చక్కని ఉపన్యాసకులు మన దేశంలో చాలా కొద్దిమంది. ఉపన్యాసం మొదలునుంచి చివరవరకు ఉద్రేకపూరితంగాను, అర్థగంభీరం గాను వుంటుంది. ప్రేక్షకులను వ్యంగ్యంగాను, కంటతడి పెట్టజేయుటను వారి చేతిలోని పని. ఆ ఉపన్యాసంలో వారు చెప్పిన ముఖ్య విషయాలు యివి:

హైదరాబాదు రాజ్యము ముస్లిం సేనలు ఆసఫ్ జాహి గారి వారసులకు త్యాగం చేసిన భక్తి సికిందర్ సర్వ రాజకీయశక్తి ముస్లిం ప్రజల చేతుల్లో వుంది. ఇస్లాం మతం ప్రకారం (షరీయత్) రాజు ప్రజల సేవకుడు. దీని అర్థం తెలుస్తే ఇస్లాం మతం ప్రకారం పాలించబడుతున్న ఆ సంస్థానములున్నా ఇండియా ముస్లిములకు గల సంబంధం వివరించారు.

తరువాత మాట్లాడుతూ హైదరాబాదు సహాయం లేకపోతే టిప్పు సుల్తాను యుద్ధాలలో బ్రిటిషు సామ్రాజ్యపు అంతిమక్రియలు మద్రాసు రేవులో జరిగేవి అన్నారు. మరీ సిపాయీల యుద్ధం(౧౮౫౭) లో నే నామరూపం లేకుండా పోయేది అన్నారు - ఇవ్విధంగా ఇంగ్లీషు నైజాము వార్ల సంబంధాలు బ్రిటిషువారి సేవలో వచ్చిన నిజాము సేన రక్తపు పునాదుల పై కట్టబడిందని వివరించారు. ఇల్లా ఓ ప్రశ్న వేశారు. ఒక క్రోతు బ్రిటిషువారు పూర్వపు దేశపరిపాలనాధికారం విడిచిపెట్టి వెళ్ళిపోవుచున్నారంటే స్నేహితులైన నిజాము నుంచి తీసుకొన్న ఉత్తర సర్కారులు, దత్తమండలాలన్నీ స్నేహితులకు అప్పగింపక శత్రువులకు ఇచ్చుటన్యాయమా? అన్నారు.

అదే హాలులో ౩-౧౧-౪౧ వ తేదీ సాయంత్రము ౫-౩౦ గంటలకు జిన్నా గారు, యు-పి-రాష్ట్ర ముస్లిం లీగు సమావేశ సందర్భంలో వచ్చియుండి, మాట్లాడుతూ పాకిస్థాను ఫలిస్తే కేంద్రీయ ప్రభుత్వము వుండదనియు అక్కడి ముస్లిము రాష్ట్రాలు సంపూర్ణ స్వాతంత్ర్యముగల పరిపాలనా ముస్లిము రాష్ట్రములుగా వుంటాయని చెప్పారు. అయితే హిందూ అధిక సంఖ్యాకులుగల రాష్ట్రాలలోని ముస్లిములగతి ఏమిటంటే వారు తమ సోదర ముస్లిముల సుఖం కోసం త్యాగం చెయ్యాలి అన్నారు. త్యాగం అంటే వారిని సత్వరంగా పాకిస్థాను పొందడానికి చేసే సహాయం - ఇవి వారు చెప్పిన మాటలు స్పష్టంగా.

ఈ రెండు ఉపన్యాసాల నుంచి అనేక అర్థాలు తీయవచ్చును - కాని అందులోంచి రెండు వ్యతిరేక అర్థాలు మాత్రం తీస్తాను.

౧-నవాబు గారు చెప్పిన మాటల్లో యిదర రాష్ట్ర ముస్లిములు తమ సుఖం కోసం, పరిస్థితుల పై సర్పించబడిన రాజ్యం కోసం సానుభూతి చూపిన నవాబు గారి, వారి సహచరుల కృషికి తోడ్పడాలని అర్థం అవుతుంది. వారి కృషి ఉత్తర సర్కారులు, దత్త మండలాన్ని నిజాములో మరల కలపాలని నైజాం యొక్క రాజకీయ అంతిమాధికారం అక్కడి ముస్లిముల చేతుల్లో వుంటుందనే ఘోషణ - సంస్థానములోని హిందువుల స్వాతంత్ర్యాన్ని గుర్తించుటను నిరాకరించుటయున్నూ, సర్కారులలోని దత్తమండలములోని ముస్లిములకు లంచం చూపించు పని చేస్తూంది - కాని మన రాష్ట్రములో క్విస్లింగు పోత్రపోషకులు, అమాయకులు లేరనినమ్ముతున్నాను -

౨-భాయి దేవజం చెప్పిన ప్రకారం పాకిస్థానులో అధిక సంఖ్యాక హిందూ రాష్ట్రంలోని ముస్లిములకు ఎట్టి ఉపకారమున్నూ చేయని దొసల ఉత్రిపరిస్థితుల్లో ఆముస్లిములు సుఖం హిందువులతో తమ వ్యక్తిత్వానికి, మతానికి (నమ్మకమున్న వాళ్లు) భంగం కలుగకుండా సోదర భావంతో వుండుట విశేష యూక్షేమమే కాక రాజకీయావశ్యకత -

పై విషయాలపై ఆలోచించిన ముస్లిం సోదరులు ఆంధ్ర హిందూ సోదరులు మొన్న ఆయ్యదేవర కాళేశ్వరరావు చెప్పినట్లుగా ప్రతిజ్ఞ గానిది సిద్ధం గావున్నారని నమ్ముతున్నా. ఇట్లు,

మీర్జా గౌస్ బేగ్.

ఫిబ్రవరి ౨౨ వ తేదీ ఆంధ్రపత్రిక నుండి)

— —

బొంబాయి కరాచీలకు శత్రుభయ మున్నదా?

మన రాజు ప్రభుత్వము వారు, మనరాజు రాష్ట్రములో పనిలేనివారలు ఉపద్రవసమయమున లేచి పోదలచుమన్నచో ఇప్పుడే సాధ్యమైనంత త్వరలో వెళ్లిపోవుటమంచిదని చేసిన హెచ్చరిక ప్రభుత్వము వారి ధర్మసహాయము లేకుండ తామేతమ ఏర్పాట్లు చేసికొనగలవారి విషయమై చెప్పబడినట్లు తాను భావించుచున్నానని ఇండియా ప్రభుత్వపు "సివిల్ డిఫెన్సు" శాఖ జాయింట్ సెక్రటరీ అగు మిస్టర్ గారు భారత శాసనసభయందు శ్రీ లాల్ చంద్ నవల్ రాయి గారడిగిన ప్రశ్నకు సమాధానముగ చెప్పిరి - బొంబాయి కరాచి రేవులను గూర్చి సముద్రము విమానగామి శత్రువులవల్ల దెబ్బలు తగిలే భయము ఉన్నది కాని మనరాజున్నంత భయము లేదని మిస్టర్ గారు మరొక ప్రశ్నకు సమాధానము సూచించిరి - అపట్నములనుండి ప్రజలను పంపించివేయునిషయము మునిచర్యలను పట్నములు ఏ రాష్ట్రములలోనివో ఆ రాష్ట్రాల ప్రభుత్వములు అవసరము వచ్చినపుడు నిర్ణయించగలవని చెప్పిరి.

ముస్లింలీగు కోరికల న్యాయము

వి. డి. సావర్కరుగారి ఖండన

బొంబాయి, మార్చి:-

హిందూమహాసభాధ్యక్షులగు వి.డి. సావర్కరుగారు ఈక్రిందిప్రకటనము గావించినారు,-

ఈవారము శ్రీయుత రాజగోపాలాచారిగారు గావించిన ప్రకటనను తీవ్రముగాని రాకరింపవలసియున్నది-"నిజమైన అధికారములో సరసమైన న్యాయమయిన భాగము తమకు కావలెనని ముస్లింలీగువారుకోరుచున్నారు-దీనిని రాజకీయములలో పాల్గొను భారతీయుడెవ్వడును కాదనజాలడు" అని ఆచారిగారు చెప్పినట్లు అసోసియేటెడ్ ప్రెస్సువారివార్త తెలుపుచున్నది-తాను భారతీయులందరి ప్రతినిధిననితలచుటయు, ముస్లిములీగుకోర్కెలు సరసము న్యాయమయినవికావనితలచు భారతీయులందరు రాజనీతిజ్ఞులే కారనియు ఆచారిగారుతలచుట సాహసము మాత్రమే గాక, అధిక్రమసంగమనికూడ అనిపించుకొనును.

భారతదేశమును అనేక పాకిస్థానములుగా విభజింపవలెనని లీగుకోరుచున్నది- నిజమైనఅధికారములో తమకున్యాయము, సరసమునగుభాగము కావలెననికోరుటయాయిది? కేంద్రమున హిందువులకెంత ప్రాతినిధ్యముండునో తమకుకూడ అంత ప్రాతినిధ్యముండవలెనని లీగుకోరుచున్నది- ఇది న్యాయము, సరసమునగుకోర్కెయా? రాజగోపాలాచారిగారును వారి పక్షమువారును ఇట్లు తలచినచో, యీ అభిప్రాయముతో ఏకీభవింపనివారందరు రాజనీతిజ్ఞులుకారని యర్థమా?

ముస్లింలీగు మహమ్మదీయులందరి అభిప్రాయమును ప్రకటించుననియు, భారతదేశములో కాంగ్రెసుప్రతినిధి ఒక్కలీగుమాత్రమే యనియు, ఈరెండుసంస్థలు రాజీకివచ్చినచో ఈరాజీని భారతీయులందరు అంగీకరించినట్లేయనియు నిటీవల కొందరు కాంగ్రెసువాదులు ప్రకటనలు గావించుచుండిరి-ఇట్టి ప్రకటనలకు, అభిప్రాయములకు నేనుప్రాముఖ్యమొసంగెడివాడను కాను, కాని, ఈ కాంగ్రెసువాదులు హిందువుల కుటనల, ముస్లింలీగు మహమ్మదీయుల అభిప్రాయము ప్రకటించినట్లే కాంగ్రెసుహిందువుల అభిప్రాయము ప్రకటించు సంస్థయని ప్రకటించుప్రభుత్వము వారు దురభిప్రాయపడుదురేమోయని ఆచారిగారి అభిప్రాయములను ఖండించుచున్నాను. కాంగ్రెసు ఇట్టిదురభిప్రాయమును యిటీవల బుద్ధిపూర్వకముగా కలిగించుచున్నది.

కావున, కాంగ్రెసు హిందువుల అభిప్రాయము ప్రకటించుసంస్థకాదనియు, హిందువుల ప్రతినిధిసంస్థయగు హిందూమహాసభ అంగీకరించినగాని యేపరిష్కారమును హిందువు లంగీకరింపరనియు నిచ్చట స్పష్టము చేయవలసియున్నది-ఒకపరిష్కారమును కాంగ్రెసు, లీగురెండు అంగీకరించినంత మాత్రమున హిందువులుకూడదానిని అంగీకరించినట్లుకాదు.

హిందూమహాసభ ఆలోచింపబడిన రాజ్యాంగపుమార్పులు చేసినచో విస్తరింపబడిన వైస్రాయిగారి కార్యసమితిలోను కేంద్రభారత శాసనసభలోను జనసంఖ్యననుసరించి న్యాయముగా హిందువులకు ప్రాతినిధ్యముండవలెనో అంతప్రాతినిధ్యముకంటె తక్కువ ప్రాతినిధ్యమొసంగినచో హిందువులకు అన్యాయము అపచారము జరిగినట్లెంచబడును.

... ...

చర్చిలుగారికి సావర్కరుగారి తంతి

వి.డి. సావర్కరుగారు చర్చిలుగారికి యీక్రిందితంతినంపిరి:-

"ఇండియాకు ఇంగ్లండుతో సరిసమానమైన ప్రతిపత్తినొసంగుము. ఇండియాకు జాతీయప్రభుత్వమునొసంగవలెనని హిందూమహాసభవారు కోరుచున్నారు-హిందువులతరపున కాంగ్రెసుమహాసభ వాదింపజాలదు-దేశములోని హిందువుల జనసంఖ్యనుబట్టియు మహమ్మదీయుల జనసంఖ్యనుబట్టియు అన్ని సందర్భములలోను ప్రాతినిధ్యమొందవలెను."

జిన్నాగారికి మహాత్ముని విజ్ఞాపన

ముస్లింలీగు పత్రికలలో హిందూమతదూషణచే అనర్థము

అహమ్మదాబాదు మార్చి ౧౬:-

ఖాయిదెఆజంగారికి విజ్ఞాపనము అను శీర్షిక క్రింద నేటి హరిజనపత్రికలో గాంధిమహాత్ముడిట్లువ్రాసినారు-

ముస్లిములీగుపక్షమున ప్రచురింపబడుచున్న ఆంగ్లవారపత్రికలను నేను నియమముతప్పకుండ చదువుచున్నాను. ఈపత్రికలను చదివినప్పుడు నామనస్సుకు చాలకష్టముకలుగుచున్నది-ముస్లిములీగుకలుషుబద్ధిక్రిందనున్న వారిభావములను తెలిసికొనుటకై నేనీపత్రికలనుచదువుచున్నాను. పత్యవిరుద్ధములు, కాంగ్రెసుదూషణ, కాంగ్రెసువాదుల దూషణ, హిందువులదూషణ ఈపత్రికలలో తప్పవారమేదేదు. ఈవారపత్రికలలోనొకదానియందు హిందూమతదూషణము విపరీతముగా నుండుటచేత నేనీవ్యాసము వ్రాయుచున్నాను అవ్యాసమునుండి ఈక్రిందిభాగము నుల్లేఖించుచున్నాను.

"హిందూమతము భారతదేశమునకు శాపము. అసమానముమీదను, అసమానత్వము మీదను హిందూమతముఆధారపడియున్నది- హిందువులు అభివృద్ధినిరోధకులు, సంకుచిత స్వభావులు. హిందూమతమునకేమో, హిందూమతము యొక్క ఆశయములేమో దెలిసికొన్న సరసుడు, నాగరికుడు యోగ్యుడు, నిష్కపటియెవ్వడుగాని నాగరికత యేమాయెనంగని ఈకిరాతమతములో చేరుటకు గాని, హిందూమతస్థుడని అనిపించుకొనుటకుగాని యిచ్ఛగింపడు. ఈమతము కేవలము అనాగరికకిరాతమతమైయున్నది. మానవసంఘమునకు కళంకమువంటి నేవచేయవలెనని ఈ మతమునందలి దేవతలునిర్ణయించిరి, ఈనాటి సంఘమునందలి అపరిశుద్ధులుగాను, అస్పృశ్యులుగాను ఈదేవతలు నిర్ణయించిరి. ఇట్టిమతమును వర్ణించుటకు అనాగరికకిరాతశబ్దముతప్ప మరేశబ్దము చాలియుండదు. .....భారతదేశమునకు శాపమైన హిందూమతమును నాశనముచేయుటకు విద్యార్థులు తమమనస్సులను శాస్త్రపరిశోధనాలయములలో ప్రశాంతమైన బాంబులను తయారుచేయవలెనని మాచి యున్నాము."

మహాత్ముని వ్యాఖ్య

ఈవ్యాసమును మరియొక పత్రికనుండి తీసికొంటినని యనవచ్చుగాక? హిందూమతమును నిరసించుటకు ఈవ్యాసముపత్రికలో ప్రచురింపబడినది. ఈపత్రికాసంస్థాపకుడు ఖాయిదెఆజంగారు- ఈపత్రిక లీగుకార్యదర్శియగు నవాబ్‌జాదాలియాఖతుఅలీఖాను గారి నిర్వాహకత్వమున వెలువడుచున్నది, వీరిరువురును ఈవ్యాసమును చూచితెలవనినేను తలతును.

పాకిస్థానులో హిందువులస్థితియెట్టిదిగా నుండును? అనాగరికులని హిందువులను తొక్కివేతురా? తమపద్ధతులవలన యితరమతములవారిలో యెట్టిభావములుకలుగునో తెలిసికొనుట కీపత్రిక యెంతమాత్రము ప్రయత్నించుటలేదు, ఈపత్రికలనుసరించుపద్ధతులవలన హిందువులకును, మహమ్మదీయులకును ప్రబలమైన విద్వేషములు కలహములు కలుగకతప్పవు. ప్రోత్సాహము లభించినను, వాదము వలనగాక, ద్వేషము కలహములవ్యాప్తి గమ్యస్థానము చేరగోరుచో నేను చెప్పవలసినదేమియులేదు కానిహిందువులతో తమకుతగాదా యేమియులేదని ఖాయిదెఆజంగారు చెప్పుచున్నట్లు వారి ఈవ్యాసమువలన తెలియుచున్నది హిందువులతో వారుఐక్యభావమున నుండగోరుచున్నారు. కావున ముస్లింలీగు భావమును, కార్యక్రమమును [illegible] నీతిగా చూచి మహాత్ముడీ వ్యాసమును నిరసించుచున్నారు.

మహాబూబునగరం
జిల్లా చతుర్థ ఆంధ్రమహాసభ

మహబూబునగరం జిల్లా చతుర్థ ఆంధ్ర మహాసభ ౨౫-౩-౪౨ కి సరియగు చిత్రభాను సంవత్సర చైత్ర శు॥ ౧౦ ఆదివారం బంద్రపల్లి గ్రామము ఇలాకా అమరచింత సంస్థానములో శ్రీమందుల శ్రీరామచంద్ర రావుగారి అధ్యక్షతలో జరుగును. బంద్రపల్లి గ్రామము దేవరకద్ర రైల్వేస్టేషనుకు మూడు మైళ్ళదూరమున మక్తల్ నారాయణపేట రోడ్డునఉన్నది. మహబూబునగరంనుండి బస్సు సౌకర్యము గలదు. మహాసభ ఒక్కరోజే జరుగును. సభకు వచ్చిన వారికి భోజన సౌకర్యములు మహాసభ వారిచే చేయబడును. రెండు వేళలకొరకే భోజనపు ఏర్పాట్లు గావింపబడినవి. భోజనమునకు రెండు పూటలకు గాను నాల్గుఅణాలు యివ్వవలసి వుండును.

మహబూబునగరం జిల్లాకు సంబంధించిన సమస్యలపై తీర్మానములు పంపదలచుకొన్నవారు జిల్లా కార్యాలయమునకు ౨౦-౩-౪౨ తారీఖు లోపల పంపవలెనని కోరుచున్నాము. ఈ తేదీలోపల పంపబడిన తీర్మానములే విషయనిర్ణయ తీర్మానములలో చేర్చబడును.

తెలంగాణాలోని ఏ ప్రాంతమునుండి ఆంధ్రులు మహసభకు వచ్చువారు ఆంధ్రమహాసభ నిబంధనల ప్రకారము రెండు రూపాయలు చెల్లించి ప్రతినిధులుగా మహాసభలో పాల్గొనుటకు అర్హులై యున్నారు. ప్రతినిధి పుస్తకములు జిల్లా కార్యాలయమందు దొరుకును. ప్రతినిధిగా చేరువారు ప్రతినిధి రుసుము చెల్లించి తమ పేర్లు ప్రతినిధి పట్టికలో చేర్పగలరని మనవి.

హనుమంతరావు
కార్యదర్శి

మ. ఘ. ఎ. నిజాంస్టేటురైల్వే

ప్రయాణము చేద్దామా–వద్దా అని ఆలోచించుచున్నవారికి రైల్వేవారిసలహా

వద్దు—

ప్రయాణములు ఎక్కువచేయుండి అని ప్రోత్సాహము చేయుచుండ్టి మేము యీ సలహాయిచ్చుట చాలాకష్టము, కాని ప్రస్తుతపు కాలపరిస్థితులలో ఎమర్జెన్సీ కారణంగా ఈ సలహా ఇవ్వవలసి వచ్చినది.

భారతదేశముయొక్క భావిరక్షణకు అవసరమైన యుద్ధవస్తువుల రాకపోకలతోబాటు ప్రజలకు ముఖ్యావసరములకు, ఆహారము, బొగ్గు, మరియు వ్యాపార వస్తువులు ఎగుమతి దిగుమతులకు తప్పక స్థలము కావలసియున్నది. అనవసరము వస్తువులనుగూడ ఎగుమతి దిగుమతులుచేయు పరిస్థితి.

వస్తువుల ఎగుమతి దిగుమతులలో ఆటంకము కలుగకుండ చేయుటకై రైల్వేలవారు ప్యాసింజరుబండ్లను తక్కువచేయవలసివచ్చెను. ప్రస్తుతమున్న వాటినిగూడ యింకా తగ్గించవలసివచ్చును.

చాలామంది ముఖ్యావసరములను నిర్వర్తించుటకు మాత్రమే ప్రయాణము చేయవలయును- ప్రయాణముచేద్దామా–వద్దా అని సందేహము వచ్చినప్పుడు మాత్రము దయచేసి ప్రయాణముచేయవద్దు- మీరు, మీస్నేహితులు ప్రయాణముచేయకుండా యున్నట్లయినచో ప్రస్తుతము సరుకులు సరిగా అందజేయబడనివారికి సక్రమముగా సప్లయిచేయుటలో సహాయము చేసినవారగుదురు.

ఎ. బాక్స్వెల్
చీఫ్ కమర్షియల్ మేనేజరు

Golkonda Patrika

Volu 16 — No 86 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 16—3—1942

స్థానిక వార్తలు

హైదరాబాదు స్త్రీ ఆర్యసమాజమువారు ౧౭ మార్చి మంగళవారమునాడు (ఉగాదినాడు సాయంత్రము ౫-౩౦ గంటలనుండి హైదరాబాదు నగరం కార్యాలయ బజారులోని వై-యం-సి-ఏ బిల్డింగులో గానసభ ఏర్పాటుచేసినారు. శ్రీమతి గాయకశిరోమణి కళాంగి మరియు వసంత కుమారి ఉభయులున్నూ గానముచేయుదురు. టిక్కెట్లు ౨, ౧, రూ॥ వాతిరాలు స్త్రీలకు ప్రత్యేకస్థలము.

... ...

సికింద్రాబాదు కంజర్ గూడలో స్థాపితమైన ఆయుర్వేద ధర్మవైద్యశాలయందు ఫిబ్రవరినెల ౧ వ తారీఖునుండి చికిత్స గావింపబడినవారి సంఖ్య ౩౬౦౪ అందు ౩౦౪ పురుషులు, ౧౨౨౦ స్త్రీలు మరియు ౧౫౩౭ నంది శిశువులు.

... ...

చిత్రభాను సం॥ చైత్ర శు-౧ మంగళవారము హైదరాబాదు ఆదిహిందు భవనములో మధ్యాహ్నము ౮ గంటలకు ౧-౩౦ గం॥ వరకు యూనివర్శిటీ కళాశాలలోజరుగు సంవత్సరాది వార్షికోత్సవమునకు స్వజాతీయులెల్లరు రావలెను. శ్రీయుత కె. ప్రేమకుమార్ గారు సభకు అధ్యక్షత వహింతురు.

... ...

సికింద్రాబాదులో హిందూబాలుర వసతిగృహమునందు ఒకటిగలదు అక్కడనుండి భోజనము చేయు విద్యార్థుల తల్లిదండ్రులకు అక్కడి గృహాధికారులు ఇదరవసతిగృహములో నుండు విద్యార్థులకు చేర్చుకొనుటకు సమ్మతి అని ప్రశ్న వచ్చియుండెను. ఇంతవరకు సమ్మతిని కోరదని చెప్పినవారెవరు గానిలేరు.

... ...

మెట్రికల్ పరీక్షలందు యుద్ధానంతరము కూడా గూమాస్తులవరకు సాగించుటకై హైదరాబాదు ప్రభుత్వమువారు నిశ్చయించినారు. శిక్షణపొందినవారు సైన్యములో చేరి ఇంకా శిక్షణ పూర్తిచేసుకొనకుండినవారికి అవకాశము మిక్కిలి కలదు.

... ...

వాండేసులోని ఉస్మాన్ అలీజిల్లావారిని కూలీలో పెట్టి ప్రచురించియుండగా కూలీలు కోరిన యటువంటి సౌకర్యములు అందుబాటులో లేక అప్పులపాలైనారనియు అందువలన వారు సతాయించబడిరనియు ఈ విషయములో ఒకకమిటీ ఏర్పాటుచేసి విచారించవలెనని కొందరు హైదరాబాదుప్రముఖులు ప్రభుత్వము వారిని కోరినారు.

... ..

ఈమార్చి ౧౦వ తేదిన హైదరాబాదు వారాయణగూడెములోని బాలికలపాఠశాలలో బహుమానప్రదానోత్సవ సందర్భమున పాలకసంఘము, ఉపాధ్యాయసంఘము, విద్యార్థినీసంఘము, కొత్తవిద్యార్థినుల వసతిగృహసంఘము, పూర్వవిద్యార్థినీసంఘము పక్షమున, మ॥ రా॥ శ్రీ నిజాం ప్రభుత్వవిద్యాశాఖామంత్రియగు నవాబు మెహదీయార్జంగు బహాదర్ గారికి స్వాగతపత్రము ఒకటి అర్పించబడినది. దానిలో ఈక్రిందిభాగములు గమనింపదగినవి:—

మా పాఠశాలను ఎనిమిదవ తరగతివరకు ఒప్పుకొని నెలకు రూ ౧౦౦-౦-౦ నవాబు దయచేయుటను అంగీకరించినందులకు మేము మిక్కిలి కృతజ్ఞులము. మాతృభాషల ప్రాధాన్యతయిచ్చిన క్రమవిద్యావిధానములో, చదువుకొనవలెనను ఉద్దేశమును తొలగించి విద్యార్థినులకు ఉపయోగించుచున్న మార్పు మాబాలికలందరికి చాల సంతోషకరమై యున్నది. ఈవిధానమును హైకోర్టు మొదలగువాటికి పెంచినపక్షమున, ప్రస్తుతము, ఆంధ్రస్త్రీలు ఎదుర్కొను కష్టములు తీరగలవు.

ఈపాఠశాలయొక్క ప్రత్యేకలక్షణములు రెండు. (౧) బాలికలకు వారి మాతృభాషయగు తెలుగుద్వారా బోధ చేట.

(౨) మనసంస్కృతి గ్రంథములనుండి పాఠ్యక్రమమును హిందూదేశ స్త్రీల యందరికి తగినట్లుగా ఉపయోగపరచుట కొత్తక్రమము. [కళాశాలకు] కావలసిన ప్రారంభపన్నాహములు ఏర్పడినవని చెప్పవచ్చును. కాని రాజ్యమునందే చదువుకొనుటకు ప్రజాసహాయమున వృద్ధిపొందుచున్నట్టియు ఈసంస్థకు మన నిజాంప్రభుత్వము వారి ఉదారద్రవ్యసహాయము లభించినచేగాని అభివృద్ధి కాజాలదు.

... ..

ప్రఖ్యాతిచెందిన హిందూస్థానీ గాయకుడైనగులాం మహమ్మదుగారి మ॥ రా॥ నిజాంగారు ప్రత్యేకముగా మాట్లాడుటకై ఆహ్వానించినందున వారు ఢిల్లీనుండి హైదరాబాదు వచ్చినారు. ఆదివారము నాడు శ్రీప్రభువుగారితో చాలసేపు మాట్లాడి వెళ్ళిపోయిరి.

... ...

విమానదాడులు హైదరాబాదుపైనవస్తే హిత రూమునకు మనలందరను ఏకమత్యముతో వర్తించుకోవాలెనని ప్రచారముచేయుటకై శుక్రవారం నాడు నవాబు సాలార్జంగు గారి బారాదరిలో నవాబు ర్యార్జంగు బహద్దూర్ గారి అధ్యక్షతలో సభజరిగెను. అందు మహిళలు మొదలగువారు ప్రథమములో మాట్లాడిరి. పండిత అయోధ్యా ప్రసాదలీ గారును కాశీనాథరావు వైద్యా గారును వినాయక రావు గారును నవాబు మొహిదీన్ బాజుంగు బ॥ గారును అక్బరలీఖాను గారును మహోపన్యాసాలిచ్చిరి. ఈసభవారు రెండుతీర్మానములు చేసిరి. విమానదాడులు సంభవించినప్పుడు జనులు పరస్పరద్వేషములు లేకుండా ఐకమత్యముతో ధైర్యముతో ఒకరికొకరు సాయము చేసుకొనవలెనని యు రాష్ట్రములోని శాంతిని కాపాడవలెనని యు మహాసభాపక్షమున ఒక కమిటీఏర్పడినదివారు, ప్రభుత్వముతో సంప్రతించి హైదరాబాదునగరమును రాష్ట్రమును కాపాడు అలోచనలుచేయవలెననియు తీర్మానించిరి.

... ...

హైదరాబాదుమహారాజు స్వయంగారు ఔరంగాబాదులో ౨౦ మార్చినుండి విడిదిచేయుదురు.

ఉపాధ్యాయుడుకావలెను

తాలూకా మొలుగులోని గణపురము గ్రామములో విద్యార్థులకు ప్రైవేటు చెప్పుటకుగాను తెనుగు, ఉర్దు, ఇంగ్లీషు మూడుభాషలు తెలిసిన ఉపాధ్యాయుడు కావలెను. బి-ఏ. కాని ఎఫ్. ఏ. కాని పరీక్షలిచ్చి విద్యచెప్పు అనుభవము కలవారు కావలెను. ఇంగ్లీషు, ఉర్దు బాగా తెలిసియుండవలెను. తెనుగులోకూడ మంచిగాబోధించుశక్తి ఉండవలెను. ఖర్చులు, తీరు రెండునెలలు మాత్రమే కావలెను. జీతము భోజనవసతులేర్పాటు చేసి నెలకు ౩౦ రూ॥ వాలీలియ్యబడును. అభ్యర్థులు గోలకొండ పత్రికా మేనేజరుతో స్వయముగా మాట్లాడవలెను. వారే నిర్ణయము చేయుదురు.

Printedand Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S Prathapa Reddy B. A. B. L